# తిరుపతి జిల్లా ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం - PGRS:
ప్రజల సమస్యలు పరిష్కరించడానికి పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారు.
ఎస్పీ కార్యాలయానికి రాలేని ప్రజలు దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయవచ్చును.
జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి 60 ఫిర్యాదులు వచ్చాయి.
జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్.,
జిల్లా నలుమూలల నుండి సోమవారం నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్., గారి ఆధ్వర్యంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జరిగింది.
ప్రజల నుండి జిల్లా ఎస్పీ గారు 60 ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం అందించి సకాలంలో విచారించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.
వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.
జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని ఆ ఫిర్యాదులను కూడా ప్రజా సమస్య పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణిస్తామని జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బ రాయుడు ఐపిఎస్., గారు జిల్లా ప్రజలకు తెలిపారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు శ్రీ వెంకట్రావు పరిపాలన, శ్రీ రావిమనోహర ఆచారి శాంతిభద్రతలు వారు పాల్గొన్నారు



తిరుపతి జిల్లా ప్రజా సమస్యల పరిష్కార వేదిక

